క్లుప్తంగా

వేధింపులు తాళలేక రాజీనామా



కరకంబాడిలో గ్రామ వలంటీర్ల రాజీనామా

రేణిగుంట: మండలంలోని గురవరాజుపల్లి, కరకంబాడి పరిధిలోని 20 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. మండలంలోని గురవరాజుపల్లి పంచాయతీ పరిధిలో 9మంది, కరకంబాడి–3 సచివాలయ పరిధిలో 11మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలు చేశారు. వారు సచివాలయానికి చేరుకుని రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామన్నా నమ్మే అవివేకంలో వలంటీర్లు లేరన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 22న ఆఖరు

తిరుపతి అర్బన్: ఎన్నికల విధుల్లోని ఉద్యోగులతోపాటు అత్యవసర సేవలు అందిస్తున్న విభాగాలకు చెందిన వారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్‌ను వాడుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నిబంధనల మేరకు 18ఏ ప్రకారం ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 22వ తేదీలోపు రిటర్నింగ్ అధికారికి 12డీ ఫామ్‌ను సమర్పించాలని సూచించారు.

300 సెల్‌ఫోన్ల అప్పగింత

చిత్తూరు అర్బన్: జిల్లా వ్యాప్తంగా పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను 'చాట్‌బాట్' యాప్ ద్వారా పోలీసుశాఖ రికవరీ చేసింది. సుమారు రూ.65 లక్షల విలువైన 300 సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించింది. శుక్రవారం చిత్తూరులోని పోలీసు అతిథిగృహంలో ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.

అంగరంగ వైభవంగా కోదండరాముని రథోత్సవం



రథంలో కొలువైన సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదవ రోజు శుక్రవారం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి రథాన్ని అధిరోహించగా, కళాబృందాల భక్తి సంకీర్తనాలాపన, భజనల నడుమ ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానికి చేరిన తర్వాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి సమర్పించారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఆలయంలో స్వామివారికి ఉయ్యాల సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామి వారు అశ్వవాహనాన్ని అధిరోహించి విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇంజినీరింగ్, పోలీసులు, విజిలెన్స్ అధికారులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు చక్రస్నానం

శ్రీకోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం నిర్వహించనున్నారు.



రథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి

పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రాజకీయపార్టీల నేతల సమక్షంలో తొలి ర్యాండమైజేషన్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత ఈవీఎం, వీవీప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్‌సైట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తిచేశామన్నారు. డీఈఓ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను చేపట్టినట్టు వెల్లడించారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓలు అదితిసింగ్, నిషాంత్ రెడ్డి, చంద్రముని, కిరణ్‌కుమార్, రామ్మోహన్, నరసింహులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నుంచి మనోహరాచారి, కాంగ్రెస్ పార్టీ నుంచి రవి, ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రతినిధి హాజరయ్యారు.

విధుల్లో మినహాయింపునకు నోచాన్స్



మాట్లాడుతున్న కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

- లేదంటే క్రమశిక్షణా చర్యలు తప్పవు
- జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో..డ్యూటీలు వేసిన ప్రతి ఉద్యోగి హాజరు కావాలని..మినహాయింపు లేదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల డ్యూటీలకు హాజరు కాకుంటే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్యూటీలోని ఉద్యోగుల సంక్షేమం కోసం జిల్లా సివిల్ సప్లయ్ అధికారిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు డ్యూటీలో ఉన్న ఉద్యోగులు తప్పకుండా మీ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్‌కు సంబంధించి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, బీఎల్‌ఓలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, ఎలక్షన్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ వేధింపులు తాళలేక రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేస్తున్న మంగళం సప్తగిరినగర్ పంచాయతీ వలంటీర్లు

తిరుపతి మంగళం : ఎన్నికల నిబంధనలు అడ్డం పెట్టి తమను ప్రజలకు సేవ చేసే ఛయాన్ని దూరం చేయడాన్ని జీర్ణించుకోలేక వలంటీర్ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు మంగళం సప్తగిరినగర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వలంటీర్లు తెలిపారు. శుక్రవారం మొత్తం 15 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేసి తమ రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కోరారు. వారు మాట్లాడుతూ సీఎం జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వలంటీర్‌గా తాము ప్రతి పేదవాడికి అందించినప్పుడు కలిగిన సంతోషం చెప్పలేనిదని తెలిపారు. కానీ టీడీపీ, జనసేనలోని కూటమి నేతలు తమను భయభ్రాంతులకు గురి చేయడం తట్టుకోలేక తమ పదవులకు రాజీనామా చేశామని వెల్లడించారు.

తిరుపతి 50వ డివిజన్‌లో ముగ్గురు రాజీనామా..



రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

తిరుపతి 50వ డివిజన్‌కు చెందిన నింద్ర కుప్పయ్య, ఎస్.యువరాజ్, పి.వెంకటరమణ వారి వలంటీర్ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను కార్పొరేషన్ అధికారులకు అందజేశారు. వలంటీర్ పదవి ద్వారా ప్రజలకు మంచి చేసే సేవలు చేశామని, కానీ టీడీపీ కూటమి నేతలు తమపై విషప్రచారం చేస్తుండడంతోనే రాజీనామా చేశామన్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ ఏటీసీ వద్దకు చేరింది. గురువారం అర్ధరాత్రి వరకు 62,633 మంది స్వామివారిని దర్శించుకోగా, 29,633 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.53 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అభివృద్ధే మా అజెండా



మోహిత్ రెడ్డిని సత్కరిస్తున్న టీటీడీ కాంట్రాక్టర్స్, విశ్రాంత ఉపాధ్యాయులు

- తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి

చంద్రగిరి(తిరుచానూరు): 'ప్రజాసంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే మా అజెండా' అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని యోగిమల్లవరంలో టీటీడీ క్లాస్‌- 1 కాంట్రాక్టర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ కాంట్రాక్టర్స్, విశ్రాంత ఉపాధ్యాయులతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు నాన్నను ఆదరించారు. అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి నమ్మకాన్ని వమ్ముచేయక నాన్న ప్రజాసేవకు సంకల్పించారు. నేను కూడా ఆయన బాటలో పయనిస్తా. తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకుంటా..' అని తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరిలో అత్యధిక మెజారిటీ సాధించి సీఎం జగనన్నకు కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచిపోయేలా చంద్రగిరిని రూ.900 కోట్లతో అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపునకు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని విన్నవించారు. రాష్ట్రంలోనే కనీవినీ ఎరుగని రీతిలో చంద్రగిరి అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. అంతకుముందు శ్రీనివాస్‌రెడ్డి చెవిరెడ్డి మోహి త్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, టీటీడీ కాంట్రాక్టర్స్ నరసింహారెడ్డి, శివశంకర్‌రెడ్డి, శేషారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటాం



రామానూజపల్లిలో హర్షిత్‌రెడ్డిపై పూలవర్షం



రామానుజపల్లిలో ప్రచారం చేస్తున్న హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: 'చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేసి చూపించాం.. ఒక్క అవకాశం ఇచ్చి ఓటు ద్వారా మోహిత్ అన్నను ఆశీర్వదించండి' అని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం, రామానుజపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని హర్షిత్‌రెడ్డి చేపట్టారు. గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. రామానుజపల్లి పంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయదుందుబి



జేసీ.నిఖిల్‌జైన్



ఎం.రాధిక

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ తెలిపారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో జేసీ.నిఖిల్‌జైన్ 975, ఆర్‌పీ.ఖుషి 974, ఎంఈసీలో ఎం.రాధిక 968, బీ.లిఖిత్ 967, ఎం.ప్రణవ్ 961 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంఈసీ ఫలితాల్లో బీ.వాసు 489, జీడీ.రోహిత్ 487, ఎం.బాలాజీ 486, కే.రమ్య, జీ.యశంత్, ఓ.లక్ష్మీనారాయణ 482, ఎంపీసీలో ఏ.వేలుమురుగన్ 458, ఎం.గిరిచరణ్ 454, డీ.పూర్దేష్ 453, సీఈసీలో ఆర్.గణేష్ 478, ఆర్.మనోజ్ 469, కే.సంజయ ఆచారి 468, సీ.మయాంక్ 466మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సీకాం ప్రతిభ



కె.హర్షద్ పర్వేజ్



ఎస్.ఫాహిమ

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సీకాం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ టీ.సురేంద్రనాథరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీ ఫలితాల్లో కె.హర్షద్ పర్వేజ్ 974, ఎంపీసీలో ఎస్.ఫాహిమ 966, సీఈసీలో బి.చైతన్యకుమార్ 940, బైపీసీలో ఎస్.ధరణి 928 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంఈసీలో డీ.తక్షిత్‌రెడ్డి 467, సీఈసీలో ఎస్.విజయ్‌కుమార్ 469, ఎంపీసీలో టీ.వర్ష 438 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయకేతనం



విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థ ఏజీఎం, డీన్‌లు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఓ.మధుమిత 989, కేపీ.మోక్షిత, టీ.లోహిత్, పీ.గురుపవన్ 987, జీబీ.కీర్తి, ఎం.బిందు 986, సీ.లిఖిత, బీ.సాయిస్వరూప, ఎం.సాయి నవనీత, ఏ.రాఘవి, టీ.అమృతవర్షిని, బీ.సాయికీర్తన, జీ.భార్గవి, షేక్ షమీర్ అహ్మద్, ఎంవీ.కల్పన, బీ.దివ్య 985మార్కులు, బైపీసీ విభాగంలో కే.ప్రియదర్శిని 986, బీ.దివ్య 985, టీ.కల్పన 984, ఎం.హిమవర్ష 983 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు ఎం.కీర్తన, ఎం.మహేశ్వరి, జె.మహేష్, వి.సందీప్‌లు 466 మార్కులు, పీ.జ్ఞాన దీక్షిత, పీ.పవన్‌కుమార్, టీ.నాగసారిక, ఎండీ.జావీద్ 465, బైపీసీ విభాగంలో 440మార్కులకు ఎస్.హరిత, ఈ.భువనహాసిని, టీ.శారదాదేవి, ఎం.గీతిక 433మార్కులు సాధించారు. వీరిని ఆ విద్యాసంస్థ ఏజీఎం బీవీ.ప్రసాద్, డీన్‌లు కేఎల్‌జీ.ప్రసాద్, రామమోహన్‌రావు, కుమార్, భాస్కర్ అభినందించారు.

క్లుప్తంగా

టీటీడీ జేఈఓతో అధ్యాపకుల భేటీ



జేఈఓ గౌతమిని కలిసిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

తిరుపతి(అలిపిరి): తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రెడ్డితో పాటు అధ్యాపకులు శుక్రవారం టీటీడీ జేఈఓ (ఎడ్యుకేషన్ అండ్ హెల్త్) గౌతమిని మర్యాద కలిశారు. స్థానిక టీటీడీ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలోని పలు సమస్యలను జేఈఓ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాస్కరుడు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఓటింగ్‌తో సమైక్యత చాటుదాం



ఓటు వినియోగ చైతన్య కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘ నేతలు

తిరుపతి కల్చరల్: ఓటు అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, రాజ్యాంగం కల్పించిన ఓటును ఆర్యవైశ్యలంతా సద్వినియోగం చేసుకుని తద్వారా సమైక్యతను చాటాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్యవైశ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘ ప్రతినిధులు, సభ్యులతో కలిసి ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో సుమారు 20 వేలకు పైగా ఆర్యవైశ్యులు ఉన్నా ప్రతిసారి ఓటు వినియోగం తక్కువ శాతం నమోదు అవుతోందన్నారు. సమాజ సంక్షేమాన్ని కోరుతూ మన ఓటు హక్కును నగరంలోని ప్రతి ఆర్యవైశ్యుడు సద్వినియోగం చేసుకోవలని సూచించారు. ఈ మేరకు శనివారం నుంచి నగరంలోని ప్రతి ఆర్యవైశ్య కుటుంబాన్ని కలిసి వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించేలా చైతన్యం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీధర్, హేమచందర్, మహేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంధ్యావందన భవనం ప్రారంభం



సంధ్యావందన భవనాన్ని ప్రారంభిస్తున్న వీసీ రాణి సదాశివమూర్తి

తిరుపతి సిటీ: టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వేదిక్ వర్సిటీలో విద్యార్థులు ప్రతినిత్యం సంధ్యావందనం, అగ్ని కార్యం, అనుష్ఠానం చేసుకునేందుకు వీలుగా నూతన భవనాన్ని వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీటీడీ ఈఓ సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం సంధ్యావందన శాల నిర్మించడం జరిగిందన్నారు. లోకహితమే పరమావధిగా విద్యార్థుల జీవన విధానం ఉండాలని సూచించారు. వేద విజ్ఞాన పీఠాలైన ధర్మగిరి, నల్గొండ పాఠశాలల్లో 12, 8 సంవత్సరాల పాటు విద్యను పూర్తి చేసిన విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రాధా గోవింద త్రిపాఠి, డీన్ గోలి సుబ్రమణ్యం, ఏఈ వెంకటరమణ, డీఈ మధన్ మోహన్, ఈఈ మల్లికార్జున ప్రసాద్, పీఆర్ఓ బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీపీజీఈ సెట్‌కు దరఖాస్తులు

తిరుపతి కల్చరల్: ఏపీపీజీఈ సెట్–2024 ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీపీజీఈసీ సెట్–2024 కన్వీనర్, ప్రొఫెసర్ టి.రమ్యశ్రీ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఎస్వీయూలో ఏపీపీజీఈసెట్–2024 ద్వారా ఎంటెక్, ఎం ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులకు మే 29, 30, 31 తేదీల్లో 13 సబ్జెక్టులకు సంబంధించి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, మెకానికల్, జియో ఇంజినీరింగ్, జియో ఇన్‌ఫర్ మాటిక్స్, ఫుడ్ అండ్ టెక్నాలజీ, మెటలర్జీ, నానో టెక్నాలజీ, ఫ్మార్మసీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ వంటి ఇంజినీరింగ్ సబ్జెక్టులలో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. గత నెల 17న ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. దరఖాస్తు రుసుం ఓసీలకు రూ.1200, బీసీలకు రూ.900, ఎస్సీ, ఎస్టీలకు రూ.700 అన్నారు. అపరాధ రుసుము లేకుండా ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ప్రజల గుండెల్లో అభివృద్ధి ప్రదాత

- 26, 27, 50వ డివిజన్లలో జోరుగా ఎమ్మెల్యే భూమన ప్రచారం



నగరంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భూమనను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

తిరుపతి మంగళం : గతంలో ఎన్నడూ లేనంతగా తిరుపతిని అభివృద్ధి చేసి నగర ప్రజల గుండెల్లో అభివృద్ధి ప్రదాతగా భూమన అభినయ్‌రెడ్డి స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 26, 27, 50వ డివిజన్లలో శుక్రవారం కార్పొరేటర్లు బోకం అనిల్‌కుమార్, తాజిన్ ఉదయ్‌వంశీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆయా వార్డుల్లో ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి గుమ్మడికాయలతో దిష్టి తీసి స్థానిక ప్రజలు భూమన కరుణాకరరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఫ్యాను గుర్తుకే మన ఓటు అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ భవిష్యత్‌పై ఆలోచించకుండా, తన కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుపతి నగర ప్రజలే తన కుటుంబం అనుకుని ప్రజాసంక్షేమం, నగర అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించాడన్నారు. తన కుమారుడిని కాదు కానీ తనకు కూడా రాని ఆలోచనలతో తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని సర్వాంగ సుందరంగా మార్చాడన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏకధాటిగా నిర్మించడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లతో పాటు ప్రధాన కూడళ్ల సుందరీకరణ, ఫ్రీలెఫ్ట్‌లు వంటివి నగరానికే ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయన్నారు. తిరుపతిని ఇంతలా అభివృద్ధి చేశాడు గనుకే తిరుపతి ప్రజలంతా అభినయ్‌ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారన్నారు. ఓట్ల కోసం ఏ గడపకు వెళ్లినా ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తున్నారని తెలిపారు. కులాలకు, మాయమాటలకు మోసపోకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని స్థానిక ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, కొండమునిరెడ్డి, కెఎం.సత్య, వెంకటరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ రామచంద్రారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదం రాధాకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, దూదికుమారి, పార్టీ నాయకులు ఉదయ్‌వంశీ, కుప్పయ్య, భరణీయాదవ్, తులసీయాదవ్, చింతార మేష్, నాదముని, బాబూయాదవ్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భారీగా పాల్గొన్న పార్టీ శ్రేణులు

కరోనా కంటే డేంజర్ చంద్రబాబు

ప్రపంచాన్నే వణికించిన కరోనా కంటే కూడా యమా డేంజర్ చంద్రబాబు అని టీటీడీ ఛైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. 26, 27, 50వ డివిజన్లలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురాలోచనతో చంద్రబాబు కూటమిని ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడం, ఎన్నికల తర్వాత వాటిని తుంగలో తొక్కడం చంద్రబాబు నైజమన్నారు. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు సింగిల్‌గా పోటీచేసే ధైర్యం లేక, ప్రజల్లోకి వచ్చి మొహం చూపించలేక జనసేన, బీజేపీతో పొత్తులు పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేశారు కాబట్టే జగన్‌మోహన్ రెడ్డి సింగిల్‌గానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ప్రజలంతా జగనన్నకే మద్దతుగా ఉన్నారన్నారు. 14 ఏళ్లలో చంద్రబాబు చేయలేని, అందించలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధిని నాలుగన్నరేళ్లలోనే చేసి చూపిన మగాడు జగన్ అని కొనియాడారు. అలాంటి నాయకుడిని తిరిగి గెలిపించుకుంటే సంక్షేమం మీ వెంటే ఉంటుందన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మితే చంద్రబాబు గెలుస్తాడు.. పేద ప్రజలు ఓడిపోతారని హెచ్చరించారు. ఆ ప్రాంత ప్రజలు మాట్లాడుతూ "చంద్రబాబు పాలనలో బతుకు భారమై జీవనమే ప్రశ్నార్థంగా మారిన మా జీవితాల్లో సంక్షేమ పథకాలతో వెలుగులు నింపిన దేవుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మళ్లీ ఆయనను సీఎంను చేసుకోవడమే మా లక్ష్యం. అలాగే తిరుపతిలో ఇంత అభివృద్ధి చేసిన భూమన అభినయ్‌రెడ్డే మాకు ఎమ్మెల్యే" అని ముక్తకంఠంతో చెప్పారు.

భూమన చొరవతోనే తిరుమలలో సచివాలయం

తిరుపతి కల్చరల్: దశాబ్దాలుగా తిరుమలలోని స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తిరుమల వాసులకు అందాలనే లక్ష్యంతో తిరుమలలో సచివాలయం ఏర్పాటు చేసి ఘనత ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికే దక్కిందని తిరుమల వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తిరుమల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిన్నముని, నాయకులు శ్రీనివాసు యాదవ్, చందు రాయల్, మాధవ, పవన్‌కుమార్, జగన్, గిరి రాయల శ్రీను, నైనార్ శేఖర్, ఎస్‌పీ.సురేష్ హాజరై తిరుమలలో సచివాలయం ప్రారంభ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల కిందట తిరుమలను మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేశారన్నారు. అప్పటి నుంచి తిరుమలలో నివాసం ఉంటున్న 10 వేల మంది సమస్యలు పరిష్కరించేవారు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో చాలా బాధలు పడ్డామని, నిత్యం దుకాణాలపై దాడులు చేసి వేధించేవారని వాపోయారు. 2019 ఎన్నికల్లో భూమన కరుణాకరరెడ్డి తమకు ఇచ్చిన హామీలను 95 శాతం నెరవేర్చి తిరుమల ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అటు అసెంబ్లీలో చర్చించడంతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తిరుమల వాసుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇటు టీటీడీతో చర్చించి స్థలం, నిధులు కేటాయించి సచివాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాక వైకుంఠ ఏకాదశి నాడు స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించారన్నారు. అయితే ఇవి ఓర్వలేక తిరుమల వాసుల సంక్షేమాన్ని సహించలేని బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి, కూటమి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కలిసి పెంచిన జీతాలను, ఇళ్లస్థలాలను నిలుపుదల చేయాలని ఎన్నికల ఈసీకి లేఖ రాయడం దుర్మార్గమన్నారు. వారు ఇప్పటికైనా నాకుట్ర రాజకీయాలు మానుకోవాలని లేకపోతే ప్రజాగుణపాఠం తప్పదని హెచ్చరించారు.



ప్లకార్డులను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కాలేజీల హవా



ఉత్తమ ఫలితాలు సాధించిన అశ్వమేధ విద్యార్థులతో అధ్యాపకులు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని ప్రైవేట్ కళాశాలలు హవా చూపించాయి. విద్యార్థులు పోటాపోటీగా మార్కులు సాధించడంపై ఆయా కళాశాలల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి. తిరుపతిలో అశ్వమేధ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టీఎం.గోవర్ధన్ తెలిపారు. ఈ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ బైపీసీ ఫలితాల్లో 440మార్కులకు డి.వర్షశ్రీ 433, ఎ.సారిక 432, డి.వినీత 429, డి.క్రీతి 429, ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు డి.శ్రీవైష్ణవి, వెంకటరెడ్డి, ఎస్.వెంకటసాయి 462, పి.నిఖిల్ 461, కె.సాయిప్రదీప్, డి.పునీత్, కె.యశస్వి 460 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ ఇంటర్ బైపీసీలో సాయిప్రీతి 986, సుప్రీత్ 980, నియతి 979, పునీత్ అభిషిత్ 975మార్కులు, ఎంపీసీలో ఎ.అనూష, సాయిస్నేహ 986, ఎ.దీపక్ 972మార్కులు సాధించినట్లు చెప్పారు.

శ్రీగాయత్రిలో..



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో శ్రీగాయత్రి కళాశాల కరస్పాండెంట్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో తిరుపతిలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎ.నీరజాక్ష తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పి.విష్ణువర్ధన్‌రెడ్డి 982, బైపీసీ విభాగంలో శాంతి ప్రియ 979మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో మునిలోకేష్ 460, బైపీసీ విభాగంలో అభినయ 419మార్కులు సాధించినట్లు చెప్పారు.

ఏటీఎస్ విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో తిరుపతిలోని ఏటీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ మోహన్ కృష్ణ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎం.శ్రీరామ్ 966, సీఈసీలో పి.హరిణిశ్రీ 961, యు.లిఖిత 935, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.స్రవంతి 452, ఎస్.సాయికృష్ణ 451, ఆర్.గోపిక తన్మయి 446, ఎస్.చాందిని 445 మార్కులు సాధించినట్లు చెప్పారు.

శ్రీధర్స్ కళాశాలలో..



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో శ్రీధర్స్ జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీధర్

ఇంటర్ ఫలితాల్లో తిరుపతిలోని శ్రీధర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పి.నిఖిలేశ్వర్‌రెడ్డి 465, బి.వస్నిక, ఆర్.యుక్త, ఈ.మంజుశ్రీ 464, డి.పోషిత 463, మహమ్మద్ ఇమ్రాన్ 462, పి.పెన్నిధి, మహమ్మద్ తాలిబ్ 460 మార్కులు, బైపీసీ విభాగంలో ఎస్.మేహనూర్ 433, టి.తనుశ్రీ 426, కె.రెడ్డినాగగిరిధర్, వి.అమృత 425 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో జి.జయ ఆదిత్య, ఎస్.వంశీకృష్ణారెడ్డి 983, ఎ.చేతనశ్రీ, సి.శాంతి 981, ఎ.ధ్రుతిప్రియ, కె.హర్షవర్ధన్ రెడ్డి, ఎం.వెంకటగీతికా 979 మార్కులు సాధించి ప్రతిభ చూపారన్నారు.

విశ్వసాయి విజయకేతనం



ప్రతిభ చాటిన విద్యార్థులతో విశ్వసాయి కాలేజీ అధ్యాపకులు

తిరుపతిలోని విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ జితేంద్ర తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో వి.భాసిత 990మార్కులు, ఎస్‌కె.ఫర్హానా 983, ఐ.గాయత్రీదేవి 979, ఎ.ప్రశాంత్ 976 మార్కులు, ఎంపీసీ విభాగంలో కే.రేష్మితరెడ్డి 980, టి.అనూష 977, ఎ.తనుశ్రీ 969, ఎ.చిద్విసాయి ప్రవీణ్ 967, బి.సౌజన్య 964, కె.నేత్రానంద్ 961, జి.సుజిత 960 మార్కులు, ఎంఈసీ విభాగంలో పి.విష్ణు 971 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో యు.నవీనా 462, ఎస్.హర్షవర్ధన్ 462, జి.మేఘనాదేవి, పీవీ.రితేష్ 461, ఎ.గోవర్ధన్‌రెడ్డి, ఎం.గ్రీష్మారెడ్డి 460, బైపీసీ విభాగంలో ఎస్.చేతన 426, మహమ్మద్ ఉమామా 420, డి.సంజన 419, ఎంఈసీ విభాగంలో ఎస్.రూప 473మార్కులు సాధించినట్లు తెలిపారు.

విద్యావంతులారా అభివృద్ధిని గుర్తించండి



మాట్లాడుతున్న తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

- అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు పంపిణీ చేశాం
- నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా
- అందరికీ అందుబాటులో అండగా ఉంటా
- భూమన అభినయ్‌రెడ్డి



ఆత్మీయ సదస్సులో ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి అర్బన్: విద్యావంతులారా తిరుపతి అభివృద్ధిని ఒక్కసారి గుర్తించండి.. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మరింతగా అభివృద్ధి వైపు అడుగులు పడుతాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతిలోని భవానీనగర్ వద్ద ఉపాధ్యాయనేత వాసుతో పాటు వారి స్నేహితులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న వారు దేశంలోనే కాదు ఇతర దేశాల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి కూడా మీకు అవగాహన ఉంటుందని తెలిపారు. అదే క్రమంలో తిరుపతి నగరంలో పలు ప్రాంతాలకు చెందిన వారు జీవనం సాగిస్తున్న విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు తిరుపతి నిలయంగా ఉందన్నారు. మరో వైపు ఆధ్యాత్మిక నగరంగా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. మెట్రో నగరాలతో పోటీ పడేలా 20 మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేయించానని వెల్లడించారు. రానున్న రోజుల్లో మరో 14 రోడ్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్వీయస్ కాంక్రెట్ పేవ్‌మెంట్ టెక్నాలజీతో రెండు అంతర్గత రోడ్లను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొచ్చామని తెలిపారు. భారీ వర్షం పడినా నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకిపోవడం ఈ రోడ్డు ప్రత్యేకతగా అన్నారు. అంతేకాకుండా మన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని శెట్టిపల్లికి ఐటీ కంపెనీలు తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో వేంకటేశ్వర విద్యాసంస్థల అధినేత కేఎస్ వాసు, కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, 35వ డివిజన్ కార్పొరేటర్ దినేష్‌రాయల్, పార్టీ నేత చందు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణుడి చిద్విలాసం



బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు అమ్మవార్లతో కలసి శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామి వారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలను చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గోపినాథ్, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

భాకరాపేట : సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని భాకరాపేట ఎస్ఐ విజయ్‌కుమార్‌నాయక్ కోరారు. శుక్రవారం సాయంత్రం తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీ కేంద్రంలో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల్లో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరగాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అక్రమంగా మద్యం తరలించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కోడిపందెం రాయుళ్లపై కేసు నమోదు

పాకాల: కోడిపందేలు ఆడుతూ పోలీసుల నుంచి పారిపోయిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్థానిక గాంధీనగర్‌లో కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం అందినట్లు చెప్పారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులతో తాము కోడి పందేలు ఆడలేదని పలువురు వాదించి పరారయ్యారని తెలిపారు. ఘటనలో పలువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

చెన్నుగారిపల్లిలో పింక్ బస్సు సేవలు



వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

పాకాల: మండలంలోని చెన్నుగారిపల్లి సచివాలయం వద్ద పింక్ బస్సు ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందించినట్లు పాకాల పీహెచ్‌సీ డాక్టర్ అరవింద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు డాక్టర్ హరిత అందించారు. కార్యక్రమంలో భాగంగా రల్ స్క్రీనింగ్, చెస్ట్ ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, ప్యాప్స్‌స్మియర్ టెస్ట్ వంటి పరీక్షలు నిర్వహించి రోగులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ గాయత్రి, స్విమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బంది, ఏఎన్ఎం అనసూయ, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

ఏపీపీజీఈ సెట్‌కు దరఖాస్తులు

తిరుపతి కల్చరల్: ఏపీపీజీఈ సెట్–2024 ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీపీజీఈసీ సెట్–2024 కన్వీనర్, ప్రొఫెసర్ టి.రమ్యశ్రీ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీలో ఏపీపీజీఈసెట్–2024 ద్వారా ఎంటెక్, ఎం ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులకు మే 29, 30, 31 తేదీల్లో 13 సబ్జెక్టులకు సంబంధించి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బయోటెక్నాలజీ, కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్, మెకానికల్, జియో ఇంజినీరింగ్, జియో ఇన్ఫర్ మాటిక్స్, ఫుడ్ అండ్ టెక్నాలజీ, మెటలర్జీ, నానో టెక్నాలజీ, ఫ్మాసీ, ఇన్‌స్ట్రుమెంటేషన్ వంటి ఇంజినీరింగ్ సబ్జెక్టులలో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి నాలుగున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. గత నెల 17న ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. దరఖాస్తు రుసుం ఓసీలకు రూ.1200, బీసీలకు రూ.900, ఎస్సీ, ఎస్టీలకు రూ.700 అన్నారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.





ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, బోదేవాండ్లపల్లిలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువతతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

జగనన్నతోనే సంక్షేమ పాలన

- బందార్లపల్లి సభలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగించాలన్నా, ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలన్నా జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ బందార్లపల్లి గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. స్థానిక నాయకులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని వినాయకస్వామి ఆలయంలో, సత్యమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కార్యక్రమమైనా బందార్లపల్లి నుంచే ప్రారంభించడం ఆనవాయితీ అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలన్నారు. మండలంలోని ప్రజలు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని తమ సొంత కుటుంబ సభ్యులుగా ఆదరించారని, మండల ప్రజలను ఎన్నడూ మరువలేమని గుర్తు చేశారు. మీకు, మీ కుటుంబాలకు మేలు జరిగిందంటేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చంద్రగిరిలో జరిగిన అభివృద్ధి మరెక్కడా జరగలేదన్నారు. పాకాల మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చి, తుడా పరిధిలోకి తేవడానికి ఎమ్మెల్యే చేసిన కృషి ఎనలేనిదని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో తుడా నిధులతో కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి గడపలో మోహిత్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్‌నాయుడు, పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, డివిజన్ అధ్యక్షులు కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, గుండ్లూరు సురేష్, మునీర్, రహీం, విష్ణు, హేమంత్, డాక్టర్ శివకుమార్, గౌతమ్, కళావతి, నాగార్జు, సునీల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో ఫుల్ జోష్

తిరుపతి రూరల్: ఎర్రావారిపాలెం మండలంలో వైఎస్సార్‌సీపీకి ఫుల్ కిక్ వస్తోంది. మండలంలోని బోదేవాండ్లపల్లి పంచాయతీలో టీడీపీ నుంచి 15 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. తుమ్మలగుంట తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి యువతకు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మారయ్య, సిద్దేశ్వర్, రెడ్డప్ప, ప్రసాద్, భూమిరెడ్డిగారిపల్లికి చెందిన మహేష్, బాబు, నాగార్జున, ప్రణీత్, నాగలకుంట హరిజనవాడకు చెందిన సుబ్రమణ్యం, రెడ్డీశ్వర్, ఆకుల సాయి కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ రవి, డివిజన్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, గృహసారథి కమల, పార్టీ నాయకులు శివ కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి



ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

పాకాల : ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా రాష్ట్రానికి జగనన్న మళ్లీ సీఎం కావాలని చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కె.వడ్డేపల్లి పంచాయతీ పరిధిలోని చెంచులక్ష్మికాలనీ, అమ్మగారిపల్లి, తోటి హరిజనవాడ, బీఆర్‌పల్లి, గొట్టిపాటి హరిజనవాడ, లింగనపల్లి పంచాయతీలోని కంబాలమిట్ట, కావలివారిపల్లి, గాండ్లపల్లి, లింగనపల్లి, అచ్చమ్మఅగ్రహారం, లింగనపల్లి దళితవాడ, కనముందరపల్లి గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానేష్‌రెడ్డికి స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన గడపగడపకు తిరిగి ప్రజలతో మమేకమయ్యారు. స్థానికంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హతే ప్రామాణికంగా పథకాలను జగనన్న అందించారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, డివిజన్ అధ్యక్షుడు కపిలేశ్వర్‌రెడ్డి, నాయకులు యశ్వంత్‌రెడ్డి, లోకనాథరెడ్డి, కిరణ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకటస్వామి, సునీల్‌కుమార్‌రెడ్డి, హరిరెడ్డి, కళావతి, గణపతిరెడ్డి, బాబురెడ్డి, గౌతమ్‌రెడ్డి, గణేష్, కె.బాబురెడ్డి, గోవిందురాజులు, యువరాజుల నాయుడు, సునీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ జేఈఓతో అధ్యాపకుల భేటీ

తిరుపతి(అలిపిరి): తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వేణగోపాల్‌రెడ్డితో పాటు అధ్యాపకులు శుక్రవారం టీటీడీ జేఈఓ (ఎడ్యుకేషన్ అండ్ హెల్త్) గౌతమిని మర్యాద కలిశారు. స్థానిక టీటీడీ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలోని పలు సమస్యలను జేఈఓ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాస్కరుడు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలో అపూర్వ ఆదరణ



చంద్రగిరి పట్టణంలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: ప్రతి గడపలో అపూర్వ ఆదరణ.. మంగళ హారతులు సన్మానాలు.. సత్కారాలు.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డలా ఆదరించండి.. అంటూ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చంద్రగిరి పట్టణ వాసులకు విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణంలోని దాసరి వీధి, బజారు వీధి, శ్రీనివాస శెట్టి వీధి, భవానినగర్‌లో 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మి శుక్రవారం నిర్వహించారు. ఆమెకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టి ఆత్మీయతను పంచారు. గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13న జరిగే పోలింగ్ నాడు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృతజ్ఞత చూపించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి యథావిధిగా కొనసాగాలంటే మోహిత్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంధ్యావందన భవనం ప్రారంభం



సంధ్యావందన భవనాన్ని ప్రారంభిస్తున్న వీసీ రాణి సదాశివమూర్తి

తిరుపతి సిటీ: టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వేదిక్ వర్సిటీలో విద్యార్థులు ప్రతినిత్యం సంధ్యావందనం, అగ్ని కార్యం, అనుష్ఠానం చేసుకునేందుకు వీలుగా నూతన భవనాన్ని వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీటీడీ ఈఓ సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం సంధ్యావందన శాల నిర్మించడం జరిగిందన్నారు. లోకహితమే పరమావధిగా విద్యార్థుల జీవన విధానం ఉండాలని సూచించారు. వేద విజ్ఞాన పీఠాలైన ధర్మగిరి, నల్గొండ పాఠశాలల్లో 12, 8 సంవత్సరాల పాటు విద్యను పూర్తి చేసిన విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రాధా గోవింద త్రిపాఠి, డీన్ గోలి సుబ్రమణ్యం, ఏఈ వెంకటరమణ, డీఈ మధన్‌మోహన్, ఈఈ మల్లికార్జున ప్రసాద్, పీఆర్‌ఓ బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూరల్‌లో 33 మంది వలంటీర్ల రాజీనామా



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: ఉన్నత చదువులు చదివి, కేవలం ప్రజాసేవ చేస్తున్న తమపై టీడీపీ, జనసేన పార్టీలు అసత్య ప్రచారాలను నిరసిస్తూ తిరుపతి రూరల్ మండలంలో 33 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. మంగళం–1 సచివాలయం పరిధిలో శుక్రవారం ఒక్కరోజే 12 మంది, పెరుమాళ్లపల్లిలో నలుగురు రాజీనామా లేఖలను స్వయంగా తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబుకు అందించారు.

మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం..

ప్రజాసేవ చేసే అవకాశం సీఎం జగనన్న తమకు కల్పిస్తే, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమను దొంగలుగా, సంఘ విద్రోహశక్తులుగా చిత్రీకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురై రాజీనామా చేశామని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రగిరిలో 22 మంది రాజీనామా

చంద్రగిరి: చంద్రగిరి పట్టణం ఒకటో సచివాలయ పరిధిలోని 23 మంది వలంటీర్లు ఉండగా, శుక్రవారం 22 మంది రాజీనామా చేశారు. మిగిలిన వలంటీర్ కూడా శనివారం రాజీనామా చేస్తారని సహచర వలంటీర్లు తెలిపారు.. వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సూర్య సాయికి అందజేసి వెంటనే తమ రాజీనామాలను ఆమోదించాలని కోరారు. అనంతరం చంద్రగిరి దాసరి వీధిలో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మిని 22 మంది వలంటీర్లు కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల హవా

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సెకండియర్ విద్యార్థులు ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్ తెలిపారు. శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 43 మంది పరీక్షలకు హాజరు కాగా 34 మంది పాసయ్యారని ఒత్తం 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అలాగే మొదటి సంవత్సరంలో 39 మంది పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించి 61 శాతం సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం కళాశాల టాపర్‌గా జి.గౌసియా ఎంపీసీ (839),ఎన్.హారిక ఎంపీసీ (833), బైపీసీ ఇమ్రాన్‌ఖాన్ (804), మొదటి సంవత్సరంలో ప్రథమ స్థానంలో రెడ్డిస్వాతి (385), ఎన్.ఝాన్సీరాణి (345), ఎస్.సల్మా(317) మార్కులు సాధించారు.

పాకాలలో..

పాకాల : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ కె.బేబీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 62 శాతం, ప్రథమ సంవత్సరంలో 59 శాతం విద్యార్థునులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో ఎం.ప్రవళిక(976), సీఎస్‌ఈలో ఎస్.కల్పనాబాయ్(917), బీఅండ్‌ఆర్‌ఎంలో ఎ.రెడ్డిహిమశ్రీ(892), అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో జె.వెన్నెల 96 శాతం, సీఎస్‌ఈ వి.జాహ్నవికి 95 శాతం, బైపీసీలో ఎం.బేబీ 90 శాతం మార్కులు సాధించి ప్రతిభ చూపారన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్వీడీఏ హవా

తిరుపతి రూరల్: ఇంటర్ ఫలితాల్లో తిరుపతి ఎస్వీడీఏ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ శేషారెడ్డి, డైరెక్టర్ సందీప్ తెలిపారు. కళాశాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఎంపీసీ విభాగంలో ఫస్ట్ ఇయర్‌లో 470 మార్కులకు రెడ్డి వర్ధన్‌రెడ్డి 462, గౌతమ్ 461, జ్యోతిరస్య, సంతోష్ 460 చొప్పున మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 450 మార్కులకు పైగా 22 మంది, 400కు పైగా మార్కులు 48 మంది సాధించారన్నారు. బైపీసీ విభాగంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.